# Palle Pallenu lepi

Singer: Vijaya Vipanchi

## TELUGU

పల్లె పల్లెను లేపి గుండె గుండెను ఊపి
నిండు శక్తిని జూపి నింగి నేలను జూపి
దుంకు దుంకర దుంకు దుర్గ దుంకిన దుంకు

కాశ్మీరం సూడరో కత మారిపాయెరా
అస్సామీ నాడురో నెత్తుటి మడుగాయెరా
కలిస్తాను మాటరో కడుపున సిచ్చాయెరా
ముడుసుక కూర్చుంటె నువ్వు ముక్కలౌను దేశంబు

రస్యాకు ఇక్కడ రంగమేర్పడ్డాది
సైనాకు ఇక్కడ సేతులేర్పడ్డాయి
మతరాజ్యాలిక్కడ మార్బలం పెంచెరా
తెలవక నువ్వుంటే దేశమంటుక పోతాదిరో

అంటరానితనముంటె అడుగంటి పోతమురో
కులభేదాలుంటేను బలహీనులమౌతమురో
విదేశీ మతశక్తులు ఉచ్చులేస్తున్నయిరో
బ్రమసి నువ్వుంటేను బ్రతుకే సెడిపోతదిరో

మన మాటే పలికితే మనకే సిగ్గేలరా
మన బాటే తొక్కితే మనకే ఎగ్గేలరా
మన తోటే మనమైతే మరి తగ్గేదేమిరా
స్వాభిమానముంటేనే స్వతంత్రమ్ముంటదిరో

Generated by Vijayavipanchi